నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12


> ‘50 ఏండ్లు గోస పోసుకుని, రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ ఇవాళ కొత్త రూపంతో మళ్లా వస్తున్నది. మోసపోతే గోస పడతాం. కాంగ్రెస్ హయాంలో మంజీరా నదిని ఎండబెట్టింద్రు.. దుమ్ము లేపింద్రు.. మహబూబ్‌నహర్, ఫత్తేనహర్ కాల్వల్లో చెట్లు మొలిచినయ్. ఇవాళ హెలికాప్టర్‌లో వస్తూ మంజీరా నదిని చూశా.. నాడు ఎట్లుండే.. ఇవాళ ఎట్ల య్యింది.. నేడు మంజీరా నదిలో నీళ్లు కనపడుతున్నాయి. కాల్వలు ఆధునీకరించుకున్నం. పచ్చని పంట పొలాలు కనపడుతున్నాయి. 40 వేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. మన నెత్తిమీదనే మల్లన్నసాగర్ ఉంది.. ఇంక ఎక్క డికి సాగునీరు రాలేదో ఆ ప్రాంతానికి సాగునీరు నేనే తీసుకొస్తా. పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో మీకండ్ల ముందు ఉంది. పేదల సంక్షేమం, కరెంట్, సాగు నీరు, ఐటీ, సంక్షేమం తదితర అన్ని పనులు, చేసుకున్నం. మనం సంక్షేమంలో నెంబర్‌వన్‌లో ఉన్నం. మనకు మరెవరూ సాటిలేరు. ఈసారి కూడా మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదే వేందర్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించండి’
>
> – మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

## మన పాలనలో.. జీవనదిని ఎండబెట్టింది కాంగ్రెస్సే

# మంజీరా నిండా నీళ్లే..



మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి పద్మ

- మన నెత్తిమీదనే మల్లన్నసాగర్ ఉంది..
- ఎక్కడికి సాగునీరు రాలేదో..అక్కడికి నేనే తీసుకొస్తా
- మొన్ననే మెదక్‌కు వచ్చిన..మీరు అడిగినవన్నీ ఇచ్చా..
- మళ్లీ పద్మను గెలిపించండి..మీపనులన్నీ చేసే బాధ్యత నాది..
- పద్మకు.. కాంగ్రెస్ నుంచి నిలుచున్నోన్నికి ఏమైనా పోలిక ఉందా..?
- ఎవడో చెప్పిండు అని ఓటువేస్తే, ఆ ఓటే మనల్ని కాటేస్తుంది..
- ఎన్నికలు వచ్చాయంటే ఆగం ఆగం కావద్దు
- మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్


లోపలి పేజీల్లో..

- మెదక్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- గులాబీమయమైన మెదక్.. భారీగా వచ్చిన జనం


**మెదక్ జిల్లాకేంద్రంలోని** సీఎస్‌ఐ చర్చి మైదానంలో బుధవారం స్థానిక బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సభలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలనుద్దేశించి సీఎం కేసీఆర్ మాట్లాడారు. ఈ సభకు భారీగా ప్రజలు తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేశారు. సభా ప్రాంగణం మొత్తం జై కేసీఆర్.. జైజై కేసీఆర్.. కారు జోరు.. ప్రతిపక్షాలు బేజారు అంటూ నినాదాలు మిన్నంటాయి. యువకుల కేరింతలు, మహిళల నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.

– సిద్దిపేట, నవంబర్ 15(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మెదక్



సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు మాటముచ్చట

జనసంద్రమైన మెదక్ సీఎస్‌ఐ చర్చి గ్రౌండ్ సభా ప్రాంగణం

---

## పనిచేసే వారికి కాంగ్రెస్‌లో గౌరవం లేదు

- రాష్ట్ర నేతల తీరు బాధించింది.. వారి తీరుతో మనస్తాపం
- టికెట్ ఇవ్వకుండా మోసం చేశారు..



మాట్లాడుతున్న గాలి అనిల్ కుమార్

8

- ఈడీ నోటీసులను సైతం ఎదుర్కొని పార్టీ కోసం పనిచేశా..
- అప్లికేషన్ పెట్టుకోని వారికి కూడా టికెట్ ఇవ్వడం బాధాకరం
- పార్టీకి టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ రాజీనామా

## బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు

- కంది మండలానికి చెందిన కాంగ్రెస్, బీజేవైఎం నాయకుల చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

12



హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన సంగారెడ్డి నేతలతో ఆర్థిక వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

## బరిలో 102 మంది

- జిల్లాలో 23 నామినేషన్ల ఉపసంహరణ
- పోటీచేసే అభ్యర్థులపై వచ్చిన స్పష్టత
- ఇక ఊపందుకోనున్న ప్రచారం
- అందోల్‌లో 18, నారాయణఖేడ్‌లో 18 మంది
- జహీరాబాద్‌లో 22, పటాన్‌చెరులో 16 మంది
- సంగారెడ్డి నియోజకర్గంలో 28 మంది పోటీలో..

12